నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కరీంనగర్

శుక్రవారం 17 నవంబర్ 2023
FRIDAY, NOVEMBER 17, 2023
KARIMNAGAR
పేజీలు : 16
PAGES



కరీంనగర్: ఎస్సారార్ కళాశాలలో ప్రజా ఆశీర్వాద సభకు సిద్ధమైన వేదిక



# కరీంనగర్ గడ్డకు నేడు గులాబీబాస్

..వివరాలు 2లో

- కరీంనగర్, చొప్పదండి, హుజూరాబాద్ నియోజకవర్గాల్లో ప్రజా ఆశీర్వాద సభలు
- నగరం, పత్తికుంటపల్లి, జమ్మికుంటలో సిద్ధమైన సభా వేదికలు
- ఆయాచోట్ల పూర్తయిన ఏర్పాట్లు
- సమరోత్సాహంలో బీఆర్ఎస్ శ్రేణులు
- భారీ జన సమీకరణకు సన్నాహాలు

బీఆర్ఎస్ అధినేత, ప్రగతిప్రదాత, ముఖ్యమంత్రి కేసీఆర్ నేడు కరీంనగర్ గడ్డకు రాబోతున్నారు. శుక్రవారం కరీంనగర్, చొప్పదండి, హుజూరాబాద్ నియోజకవర్గాల ప్రజా ఆశీర్వాద సభలకు హాజరై, దిశానిర్దేశం చేయనున్నారు. గులాబీ శ్రేణుల్లో ఉత్సాహం నింపడంతోపాటు ఎన్నికలపై ప్రజలను చైతన్యం చేయనున్నారు. గత పాలనలో పడ్డ బాధలు, స్వరాష్ట్రంలో సాధించిన విజయాలను కండ్లముందుంచనున్నారు. అలాగే ఏ మాత్రం ఏమరుపాటుగా ఉన్నా.. అక్కరకురాని పార్టీలకు ఓటు వేసినా జరిగే నష్టాన్ని వివరించనున్నారు. నగరం, పత్తికుంటపల్లి, జమ్మికుంటలో సభా వేదికలు సిద్ధం కాగా, ఆయాచోట్ల అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థులు సభలను విజయవంతం చేసే పనిలో తలమునకలయ్యారు.

- కరీంనగర్, నవంబర్ 16 (నమస్తే తెలంగాణ)



## అభివృద్ధే మంత్రం

- ఆదర్శంగా కరీంనగర్ నియోజకవర్గం
- సీఎం కేసీఆర్ సహకారంతో ప్రగతి బాటలు వేసిన మంత్రి గంగుల
- రాష్ట్రంలో రెండో నగరంగా కరీంనగర్
- మానేరు రివర్ ఫ్రంట్‌తో ప్రపంచస్థాయి గుర్తింపు
- నగరంలో ప్రతి రోజూ మంచి నీటి సరఫరా
- పదేళ్లలో పెరిగిన సాగు నీటి వసతి
- కార్పొరేట్‌కు దీటుగా ప్రధాన దవాఖాన
- నెరవేరిన మెడికల్ కళాశాల కల

..మధ్యపేజీలో

### నేడు సీఎం కేసీఆర్ హాజరు కానున్న సభలు

నియోజకవర్గం : కరీంనగర్
వేదిక : ఎస్సారార్ కళాశాల మైదానం

నియోజకవర్గం : చొప్పదండి
వేదిక : గంగాధర మండలం మధురానగర్ శివారులోని పత్తికుంటపల్లి

నియోజకవర్గం : హుజూరాబాద్
వేదిక : జమ్మికుంట పట్టణంలోని డిగ్రీ కళాశాల మైదానం



## నాడు కరువునేల నేడు కోనసీమ

- రూపురేఖలు మారిన చొప్పదండి నియోజకవర్గం
- స్వరాష్ట్రంలో ప్రగతి వైపు పరుగులు • ముఖ్యమంత్రి సహకారం.. ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కృషి
- ₹1,800 కోట్లతో అభివృద్ధి • నారాయణపూర్‌తో సస్యశ్యామలం
- గోదావరి జలాలతో పరుచుకున్న పచ్చదనం • భవ్యక్షేత్రంగా కొండగట్టు అంజన్న ఆలయం
- ₹100 కోట్లు ఇచ్చిన సీఎం కేసీఆర్ • విద్య, వైద్యం బలోపేతం

..మధ్యపేజీలో



## హుజూరాబాద్ ప్రగతి దగదగ

- స్వరాష్ట్ర ఫలం.. అభివృద్ధి విప్లవం • పదేండ్లలో తిరిగిన దశ
- బీఆర్ఎస్ సర్కారు కృషితో మారిన నియోజకవర్గ రూపురేఖలు • వేలాది కోట్లతో డెవలప్‌మెంట్ • జాతీయ రహదారులను తలపిస్తున్న రోడ్లు • కార్పొరేట్‌కు దీటుగా వైద్య సేవలు • సాగునీటికి అధిక ప్రాధాన్యం
- ఆనందంలో నియోజకవర్గ ప్రజలు

..మధ్యపేజీలో



కరీంనగర్ రూరల్: చామనపల్లి లో బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్‌కు గొర్రెపిల్ల అందించి గొంగళితో సన్మానిస్తున్న గొల్లకుర్మలు

.. 15లో

## దొంగల చేతిలో పెట్టొద్దు

- తెలంగాణను ఆగం చేయొద్దు
- ఒక్క ఓటు తప్పు వేస్తే భవిష్యత్ అంధకారమే
- ఆంధ్రోళ్లు చెప్పినట్టే కాంగ్రెస్, బీజేపీ వింటయ్
- కోట్లాది రూపాయలతో పనులు చేశాం
- ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తా
- కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్
- నగరంలోని 41, 43 డివిజన్లు, చామనపల్లి, బహద్దూర్‌ఖాన్‌పేటలో విస్తృత ప్రచారం

''పోరాడి సాధించుకున్న తెలంగాణను దొంగల చేతిలో పెట్టి రాష్ట్రాన్ని ఆగం చేయొద్దు.. ఒక్క ఓటుతో తప్పు చేస్తే మన పిల్లల భవిష్యత్తు అంధకారం అవుతుంది. కాంగ్రెస్, బీజేపీలు ఇప్పటికీ ఆంధ్రోళ్లు చెప్పినట్టే వింటయ్.. జాగ్రత్తగా ఆలోచించి అభివృద్ధి చేసే బీఆర్ఎస్‌కే మళ్లీ పట్టంగట్టండి.. ఇప్పటికే కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేశాం. ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తా'' అని కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ స్పష్టం చేశారు. ఈ మేరకు గురువారం కరీంనగర్ మండలంలోని చామనపల్లి, బహద్దూర్‌ఖాన్‌పేట, సాయంత్రం నగరంలోని 41, 43 డివిజన్లలో విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయనకు స్థానిక ప్రజలు, మహిళలు మంగళహారతులు పట్టి, బొట్టు పెట్టి ఘన స్వాగతం పలుకగా, వారినుద్దేశించి మంత్రి ఆయా చోట్ల ప్రసంగించారు.

- కార్పొరేషన్/ కరీంనగర్‌రూరల్, నవంబర్ 16



శంకరపట్నం: ఇప్పలపల్లిలో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్

## పేదల బతుకులు మార్చే పార్టీ బీఆర్ఎస్

- ఎన్నికల్లో కాంగ్రెస్ పన్నాగాలకు మోసపోవద్దు • మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలి
- ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్

.. 14లో